క్లుప్తంగా

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి



కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ హరినాథ్

నడిగూడెం : ప్రస్తుత వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని పల్లె దవాఖానా వైద్యాధికారి డాక్టర్.హరినాథ్ కోరారు. నడిగూడెం మండల కేంద్రంలో బుధవారం జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కూలీలకు ఆయన వడదెబ్బపై అవగాహన కల్పించి మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రతిఒక్కరూ ఓఆర్‌ఎస్ ద్రావణం తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి సురేందర్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆశా కార్యకర్త లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

హుజూర్‌నగర్ : రక్తదానం ప్రాణదానంతో సమానమని డీఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. సూర్యాపేటకు చెందిన తిరుపమ్మకి బి పాజిటివ్ రక్తం అత్యవసరం కావడంతో బుధవారం మండలంలోని లింగగిరికి చెందిన శీలం కిరణ్ కుమార్‌తో మాట్లాడి రక్తం ఇప్పించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎనుగుల నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడు గోదాటి వెంకటయ్య, మాజీ సర్పంచ్ ఎనుగుల కృష్ణవేణి పార్టీకి బుధవారం రాజీనామా చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీలో ఉండి గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామని ఆ కారణంగానే తాము పార్టీ క్రియాశీలక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

బూరుగడ్డలో ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న కమిటీ సభ్యులు, భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించి 16 రోజులు పూర్తయిన సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, సేవాకాలం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం చేశారు. ఇన్‌చార్జ్ ఈఓ వెంకటచలపతి, ఉత్సవ కమిటీ సభ్యులు యరగాని భిక్షం, నర్సింహారావు, గురవయ్య, వీరబాబు, గంగయ్య, కవిత, అర్చకులు శ్రీనివాసాచార్యులు, హరీష్‌కుమార్‌చార్యులు, మనోహరాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

వానరానికి అంత్యక్రియలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని లక్కవరం గ్రామ చెరువు వద్ద మంగళవారం రాత్రి వీచిన గాలివానకు అనారోగ్యంతో ఉన్న వానరం మృతి చెందింది. కాగా బుధవారం గ్రామస్తులు అంత్యక్రియలు నిర్వహించారు.

పోలీసుల కవాతు



కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు, పోలీసులు

మునగాల : మండలంలోని గణపవరం, కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం గ్రామాల్లో బుధవారం జిల్లా ఎస్పీ రాహుల్‌హెగ్డే ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.రామకృష్ణారెడ్డి, ఇన్‌చార్జ్ ఎస్‌ఐ వెంకన్న ఆధ్వర్యంలో 20 మంది కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ఈ కవాతు నిర్వహించినట్లు తెలిపారు.

కూలీలకు మజ్జిగ పంపిణీ

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామంలో బండి సతీష్‌కుమార్ సహకారంతో బుధవారం అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సభ్యులు ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. సమితి సభ్యులు శ్రీను, సైదులు, పంగ శ్రీను, గడ్డం శ్రీను, పుల్లారావు, కరుణాకర్, గోపి, నవీన్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

అనంతగిరి : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను బుధవారం అనంతగిరి పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ నవీన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తగూడెం గ్రామ శివారులో గల పాలేరు వాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ మునగాల నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన

- విద్యుత్, వెబ్‌కాస్టింగ్ బాక్స్‌ల ఏర్పాటులో సిబ్బంది నిమగ్నం
- ఎండ తీవ్రత దృష్ట్యా చలువ పందిళ్లు వేసేందుకు ప్రణాళిక
- తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం
- అదనంగా వలంటీర్ల నియామకం



రామచంద్రాపురంతండాలోని పోలింగ్ కేంద్రంలో ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్న సిబ్బంది



మట్టపల్లిలోని పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ బాక్స్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

మఠంపల్లి : ఈనెల 13న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 45 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో అధికారులు నిమగ్నమయ్యారు. 29 గ్రామపంచాయతీల పరిధిలో సుమారు 36 వేల పైచిలుకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈమేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో విద్యుత్ బల్బులు, ఫ్యాన్లు, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పిస్తున్నారు. గతంలో లేనివిధంగా ఓటర్లకు సేవలందించేందుకు ప్రతిపోలింగ్ కేంద్రంలో అదనంగా గ్రామ పంచాయతీల్లో పనిచేసే ఎంపీడబ్ల్యూ వర్కర్లు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బందిని ముగ్గురు సిబ్బంది చొప్పున నియమిస్తున్నారు. వీరికి ఒకటి రెండు రోజుల్లో శిక్షణ కూడా ఇవ్వనున్నట్లు అధికారులు తెలిపారు. అంతేగాక సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సజావుగా సాగేందుకు వెబ్‌కాస్టింగ్ బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఓటింగ్ సరళి వెంటనే తెలుసుకునేందుకు వీలు కలుగుతుంది. అదేవిధంగా పోలింగ్ అధికారులు, సిబ్బందికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్థానిక గ్రామ పంచాయతీల కార్యదర్శులు, బీఎల్‌ఓలతో భోజన వసతి ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు, ఓటర్లు కోరుతున్నారు. సమస్యాత్మక గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో గతంలో రీపోలింగ్ జరిగిన సంఘటనలు ఉన్నందున అక్కడ పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి



మఠంపల్లి మండలంలో ఎండలు తీవ్రంగా ఉన్నందున ఓటర్లకు సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలి. అదే విధంగా సమస్యాత్మక గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి.

– మాళోతు బాలునాయక్, సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి

మౌలిక వసతులు కల్పిస్తున్నాం



మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఓటర్లకు సేవలందించేందుకు గాను అదనంగా వలంటీర్లను నియమిస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాలతో వెబ్‌కాస్టింగ్ బాక్స్‌లను ఏర్పాటు చేస్తున్నాం. చలువ పందిళ్లు కూడా ఏర్పాటు చేస్తాం.

– ఎం.జానకిరాములు, ఎంపీడీఓ, మఠంపల్లి

ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

పాలకవీడు : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పీటీసీ మాళోతు బుజ్జి మోతీలాల్ కోరారు. బుధవారం మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌వి.సుబ్బారావుతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాగా, విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, రన్నరప్‌కు రూ.15వేలు అందజేయనున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ జానీబాబు తెలిపారు. బెల్లంకొండ నరసింహారావు, కోటయ్య, మస్తాన్‌వలీ, నాగుల్‌సైదా, శేషు, శ్రీకాంత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి కలిగింది



మాట్లాడుతున్న ఒంటెద్దు నరసింహారెడ్డి

హుజూర్‌నగర్ : అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విరక్తి కలిగిందని బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ లాంటి నాయకుడే మళ్లీ సీఎం కావాలని తెలంగాణ ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడకెళ్లినా ప్రజలు కేసీఆర్‌కు బ్రహ్మరథం పడుతున్నారని, తెలంగాణలో బీఆర్‌ఎస్ పది స్థానాల్లో గెలవ బోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న భాషను చూసి యావత్ తెలంగాణ ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఆరోపించారు. బీజేపీ, మోదీ గ్రాఫ్ పడిపోయిందని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవని ఈ తరుణంలో ప్రజలు బీఆర్‌ఎస్ వైపు చూస్తున్నారని అన్నారు. హుజూర్‌నగర్‌లో గురువారం జరిగే బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి రోడ్డుషోను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ రంగాచారి, బీఆర్‌ఎస్ నాయకులు బెల్లకొండ అమర్‌గౌడ్, జక్కుల నాగేశ్వరరావు, నగేష్ రాథోడ్, ముల్కలపల్లి రాంబాబు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే పేదలకు సంక్షేమ పథకాలు



మఠంపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి

మఠంపల్లి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితేనే దేశాభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మఠంపల్లిలో ఆయన ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆరు గ్యారంటీలు అందజేయడంలో విఫలమైందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో బీఆర్‌ఎస్ కూడా విఫలం చెందిందన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు దుండిగాల ఎల్లయ్య, గిరిజన మోర్చా నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాలునాయక్, నరీనాయక్, రంగానాయక్, మట్టారెడ్డి, శేషిరెడ్డి, పుల్లయ్య, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు వేసి గెలిపించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఓటర్లు చైతన్యవంతులై కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి బీజేపీని గెలిపించాలని బీజేపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి సైదిరెడ్డి అన్నారు. బుధవారం హుజూర్‌నగర్ మండలంలోని అమరవరంలో బీజేపీ ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు కోటిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశం బాగుండాలంటే బీజేపీ అధికారంలోకి రావాలి

మేళ్లచెరువు : దేశం బాగుండాలంటే కేంద్రంలో తిరిగి బీజేపీ అధికారంలోకి రావాలని బీజేపీ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మేళ్లచెరువు మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేశానని, ఉపాధి అవకాశాలు మెరుగుపరచానన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు మట్టి దందా సాగిస్తున్నారని, ప్రభుత్వ భూములను ఆక్రమించారని ఆరోపించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం



రక్తదాతలను సన్మానిస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : మున్సిపాలిటీలో లయన్స్ క్లబ్, వాసవీ క్లబ్‌ల ఆధ్వర్యంలో వేర్వేరుగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైక్ షేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పోకబత్తిని రాజేష్, రక్తదాతలు యారవ సురేష్, దేవిరెడ్డి నాగిరెడ్డిలను ఘనంగా సత్కరించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు కందిబండ శ్రీనివాస్, సూర్యనారాయణరెడ్డి, రాచకొండ శ్రీనివాస్‌రావు, యూసుఫ్, లక్ష్మారెడ్డి, సైదులు, లూకాస్, శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, వీరయ్య, వాసవి క్లబ్ అధ్యక్షులు బెల్లి లక్ష్మీనర్సంహారావు, శ్రీనివాస్, నటరాజ్, పుల్లయ్య, మధు, గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



పాలకవీడు : శూన్యపహాడ్‌లో బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు రఘునాథపాలెం, యాతవాకిళ్ల తదితర గ్రామాల్లో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ పార్టీల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా మంజీనాయక్, మాజీ ఎంపీపీ ముడావత్ కొండానాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్, నవీన్‌నాయక్, నరసింహారావు, నాగరాజు, మాజీ సర్పంచ్‌లు ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, కొత్తపల్లి కృపానందం, కర్నె రమణావెంకటేశ్వర్లు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ దైదా రాయలు, శౌరి, చంద్రయ్య, వెంకటేశ్వర్లు, దగ్గుబాటి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, సీపీఎంల ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్ : నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్, సీపీఎం పార్టీల నాయకులు బుధవారం హుజూర్‌నగర్‌లో ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ గుండా ఫణికుమారి, కాంగ్రెస్ నాయకులు అజీజ్‌పాషా, బి.వెంకటనారాయణ, సీహెచ్.రాము, బి.రాజీ, సీపీఎం నాయకులు పల్లె వెంకటరెడ్డి, శీలం శ్రీను, దుగ్గి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల మున్సిపాలిటీలో..

నేరేడుచర్ల : మున్సిపాలిటీలోని 1, 7వ రాంపురం, 8వ వార్డు శాంతినగర్, బట్టువానికుంటల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, సీపీఐ నేత ధనుంజయనాయుడు, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, ఇండియా కూటమి నాయకులు ఆకారపు వెంకటేశ్వర్లు, తాళ్ల సురేష్‌రెడ్డి, పోరెడ్డి లింగారెడ్డి, పాల్వాయి కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

బొడ్రాయికి కాంగ్రెస్ నాయకుల పూజలు

పాలకవీడు : నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలవాలని కాంక్షిస్తూ శూన్యపహాడ్ గ్రామంలో పార్టీ నాయకులు, అభిమానులు బొడ్రాయి వద్ద బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీటీసీ కవితానీమానాయక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. గుడుగుంట్లపాలెంలో ఎంపీపీ భూక్యా గోపాల్, జెడ్పీటీసీ మాళోతు బుజ్జిమోతీలాల్, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌వి.సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. నాయకులు బెల్లంకొండ నరసింహారావు, బూషిపల్లి వెంకట్‌రెడ్డి, పుట్టారి నర్సిరెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ప్రచారం

మోతె : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ కరక్కాయలగూడెం, నామవరం, రాఘవాపురంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం పార్టీ మండల నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

గరిడేపల్లి : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. సింగిల్ విండో మాజీ చైర్మన్ బండ నర్సిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల రాములయ్య, అఖిల్ పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..



మఠంపల్లి : యాతవాకిళ్లలో..

రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యం

- కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



మునగాల : ముకుందాపురంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



కోదాడ : కోఆప్షన్ సభ్యురాలికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

మునగాల : పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముకుందాపురం, బరాఖత్‌గూడెం గ్రామాల్లో నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ముకుందాపురంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలతో మాట్లాడారు. ఎండ తీవ్రతను బట్టి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, సీపీఎం నాయకులు బుర్రి శ్రీరాములు, నల్లపాటి శ్రీనివాస్, ఎంపీపీ బిందు, బుచ్చిపాపయ్య, పందిరి నాగిరెడ్డి, ఎలక శ్రీలత, నాగిరెడ్డి విజయమ్మ, బోళ్ల వెంకటరెడ్డి, నర్రా నవీన్ రెడ్డి, ముస్కుల సైదిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి

నడిగూడెం : ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి కోరారు. బుధవారం మండల పరిధిలోని వల్లాపురంలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం వల్లాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కిన్నెర నాగయ్య, వల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి, సురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీల సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం

కోదాడరూరల్ : ఆర్‌ఎంపీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని పార్టీ కార్యాయలంలో ఆర్‌ఎంపీల సంఘం మండల అధ్యక్షుడు భూతం శ్రీనివాస్‌తో పాటు పలువురిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్‌ఎంపీ, పీఎంపీలకు మధ్యలో నిలిచిపోయిన ట్రెనింగ్‌లను తిరిగి ఏర్పాటు చేయించాలని, ఆర్‌ఎంపీలపై జరుగుతున్న దాడుల పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపీల క్రమశిక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్పీ.వెంకటప్పయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిబాబు, మండలాల అధ్యక్షులు ఉపేందర్, కాంతారావు, శ్రీశైలం, నవీన్, భాస్కర్ ఉన్నారు.

కాంగ్రెస్‌లోకి మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు

కోదాడ : కోదాడ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యురాలు, బీఆర్‌ఎస్ నాయకురాలు ఒంటెపాక జానకి యేషయ్య బుధవారం కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నలమాద పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, లంకెల నింజన్‌రెడ్డి, కుడుముల లక్ష్మీరాయణ, ఒంటిపాక యోషయ్య, అబ్రహం, పంది తిరపతయ్య, కుడుముల రాంబాబు, రామారావు, ప్రభుదాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

మునగాల : మండలంలోని బరాఖత్‌గూడెంకు చెందిన మాజీ వార్డు సభ్యుడు నూకపంగు రాంబాబు బీఎస్పీ పార్టీకి రాజీనామా చేసి బుధవారం ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. గ్రామానికి చెందిన మొలుగూరి వెంకన్న, బాషా, చంద్రయ్య, బొమ్మ వెంకన్న కూడా కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్‌లో చేరిన కొల్లు శ్రీను

నడిగూడెం : మండలంలోని ఎకలాస్‌ఖాన్‌పేటకు చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొల్లు శ్రీను బుధవారం కోదాడలో ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు అదే గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న అంజన్‌రెడ్డి

గరిడేపల్లి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు అంజన్‌రెడ్డి, కటికం రమేష్, ఎంపీటీసీ మేళ్లచెరువు వెంకటరమణ అన్నారు. బుధవారం మండలంలోని బొలిశెట్టివారిగూడెం, చినగారకుంట తండాలకు చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు బొలిశెట్టి వీరబాబు, మల్లయ్య, నాగేశ్వరరావు, వీరయ్య, లింగయ్య, గురుస్వామి, వెంకటేశ్వర్లు, రాములు, రాంబాబు, శ్రీకాంత్‌తో పాటు మరికొంత మంది పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో సురభి అరవింద్, సైదులు, పిచ్చయ్య, హరిబాబు, శంకర్ నాయక్, రామాచారి, రమేష్, సతీష్, బ్రహ్మచారి, జాన, దీప్లా, నాగులు, నరసింహ, సోమ్లా, భిక్షం, సైదా, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌రెడ్డిని గెలిపించాలి



తొగర్రాయిలో బీఆర్‌ఎస్ నాయకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న వెంకటేశ్వరరావు

కోదాడరూరల్ :మండలంలోని తొగర్రాయిలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆలయ కమిటీ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌కు చెందిన గండు వెంకటేశ్వర్లు, వీరయ్యతో పాటు 10 కుటుంబాలను కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లిక్కి గుర్వమ్మవెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు, కన్నెబోయిన వెంకన్న, వెంకయ్య, కాశయ్య, సులోచనరావు, వెంకటనారాయణ, కిషోర్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్, సీపీఐ నాయకుల ప్రచారం

చిలుకూరు : కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బుధవారం చిలుకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రఘువీర్‌కు దేశంలోనే అధిక మెజార్టీ తేవాలి



కోదాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు

కోదాడ : నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి కోదాడ నియోజకవర్గంలో దేశంలోనే అధిక మెజార్టీ తెచ్చేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు కోరారు. రఘువీర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ బుధవారం కోదాడ పట్టణంలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధానిని చేయాలని అన్నారు. కార్యక్రమంలో కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వంగవేటి రామారావు, మహబూబ్‌జానీ, పారా సీతయ్య, గంధం యాదగిరి, గుండపనేని నాగేశ్వరరావు, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, చందా నిర్మల, శ్రీనివాస్, సీపీఎం నాయకుడు ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి వస్తే విధ్వంసమే



సమావేశంలో మాట్లాడుతున్న పల్లె వెంకటరెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశంలో విధ్వంసం సృష్టిస్తుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీను అన్నారు. బుధవారం మండలంలోని వేపల సింగారంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. నల్లగొండ పార్లమెంటుకు సీపీఎం, సీపీఐలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చక్కెర వీరారెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, ఆదినారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శ్రీలం శ్రీను, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలం



గరిడేపల్లి : ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు



చిలుకూరులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

గరిడేపల్లి : ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్ ఆరోపించారు. బుధవారం మండలంలోని ఎల్బీనగర్, కోదండరాంపురం గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వీరంరెడ్డి శంభిరెడ్డి, నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మాశెట్టి శ్రీహరి, రామ్‌సైదులు, కడప ఇసాక్, సైదిరెడ్డి, వీరయ్య, సీతారాంరెడ్డి, కడియం స్వప్న, మేకల శోభన్, వెంకటేశ్వర్లు, నరేష్, గురవయ్య, సైదులు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్‌ఎస్ ప్రచారం

మోతె : మండలంలోని సిరికొండ, కాసిగూడెం, లాల్‌తండా గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలపించాలని కోరుతూ పార్టీ నాయకులు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శీలం సైదులు, నాయకులు ఆరె లింగారెడ్డి, నూకల శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ నాయకుల ప్రచారం

చిలుకూరు : బీఆర్‌ఎస్ పార్టీ నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు బుధవారం చిలుకూరు మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.